31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా
ఆదివారం 21 జూన్ 2026 పేజీలు : 8

## మానవతా సేవలో పోలీసు శాఖ

◆"మా" అభాగ్యుల వృద్ధాశ్రమాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ
◆వృద్ధులకు పండ్లు, నిత్యావసర సరుకులు పంపిణీ



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 20 : గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని "మా" అభాగ్యుల వృద్ధాశ్రమాన్ని శనివారం రోజున జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు,అవసరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు,బియ్యం,కిరాణా సరుకులు మరియు ఇతర 2లో

### వంశీకృష్ణకు
## బాధ్యతలు అప్పగిస్తున్న శివప్రసాద్



◆లైన్స్ క్లబ్ అధ్యక్షుడిగా బచ్చు వంశీకృష్ణ
◆లైన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృత పరుస్తాం
◆నూతన అధ్యక్షుడు వంశీకృష్ణ

చురకలు ప్రతినిధి,వేములవాడ, జూన్ 20 : సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి క్షేత్రంలోని వేములవాడ లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా బచ్చు వంశీకృష్ణను నియమించారు. పట్టణంలోని మున్నూరు కాపు భవనం లో జరిగిన లైన్స్‌క్లబ్ సమావేశంలో బచ్చు వంశీకృష్ణను లైన్స్‌క్లబ్ అధ్యక్షుని గా సీనియర్ లయన్ అనంతుల శివప్రసాద్ ప్రకటించారు.వంశీకృష్ణ తో పాటునూతనతో పాటు ప్రధాన కార్యదర్శిగా కొమ్మ నటరాజ్, కోశాధికారిగా డాక్టర్ వినయ్ లను నియమించినట్లు ఆయన ప్రకటించారు. వీరితోపాటు 14 మంది డైరెక్టర్లను సైతం నియమిస్తూ ప్రకటన జారీ చేశారు. అనంతరం నియమితులైన వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నికైన బచ్చు వంశీకృష్ణ 2లో



# విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

- హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం పటిష్టంగా అమలు చేయాలి
-మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై విస్తృత అవగాహన కల్పించాలి
-జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 20: విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం పటిష్టంగా అమలు చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై విస్తృత అవగాహన కల్పించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. పోలీస్ శాఖలో సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడం, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన పోలీసింగ్ అందించడం, ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షించేందు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శనివారం జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, పెండింగ్ కేసుల పురోగతి, విచారణ విధానం, నేరాల నియంత్రణ చర్యలు, స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను ఎస్పీ అశోక్ కుమార్ క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల -2లో

### సీఎం రేవంత్ రెడ్డి
## మాటలకు.. చేతలకు పొంతన లేదు

◆కాంగ్రెస్ పాలనలో రైతులు వివక్షకు గురవుతున్నారు
◆బోనస్ ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ఉంది
◆బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి



చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 20 : సీఎం రేవంత్ రెడ్డి మాటలకు.. చేతలకు పొంతన లేదని, కాంగ్రెస్ పాలనలో రైతులు వివక్షకు గురవుతున్నారని, బోనస్ ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ఉందని బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్‌తో కలసి విలేకరుల సమావేశం లో మాట్లాడారు. మెరుగైన పాలన అందిస్తామని అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను మరర్చిపోయి అసలుకే ఎసరు పెట్టిందన్నారు. రాష్ట్రానికి మాజీ సీఎం కేసిఆర్ నాయకత్వం అవసరమని, వరంగల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారని, కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు.వరిలో ఏ 2లో

## ఎరువుల సరఫరాకు కేంద్రమే యాప్ ప్రవేశపెట్టింది

◆11 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తే యాప్ అవసరం లేదు
◆జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



చురకలు విలేకరి, రాయికల్, జూన్ 20 : యూరియా,డిఏపి, ఇతర ఫెర్టిలైజర్స్ లు రైతులకు అమ్మేందుకు ఫెర్టిలైజర్స్ షాప్ లకు కేంద్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద తెలంగాణ లో రంగారెడ్డి,మల్కాజ్ గిరి,ఆంధ్రప్రదేశ్ లో కాకినాడ,కృష్ణ జిల్లాలో రైతుల ఎరువుల సరఫరాకు కేంద్రమే మొదటగా యాప్ ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.శుక్రవారం రాయికల్ పట్టణంలో గుడేటి రెడ్డి సంఘంలో రాయికల్ పట్టణ, మండలానికి చెందిన 40 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 12లక్షల 60వేల విలువగల చెక్కులను ,17 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన 17లక్షల రూపాయలు విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.మండలంలోని తాట్లవాయి గ్రామంలో 33 లక్షల నిధులతో,భూపతి పూర్ గ్రామంలో 15 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ,కిష్టంపేట్, మైతాపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు పేద కుటుంబాలకు ఒక గొప్ప కార్యక్రమం అని ఇప్పటికీ 175 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. 3500 ఇళ్లు జగిత్యాలకు 2లో

## ఎమ్మెల్యేను కలిసిన ఆర్డబ్ల్యుఎస్ డిఈ



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 20 :** జగిత్యాల ఆర్డబ్ల్యుఎస్ డిఈగా బాధ్యతలు స్వీకరించిన నాగరాణి, ఏఈలు వినయ్, రాజశేఖర్, తరుణ్ లు శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కు మొక్కను అందించగా, వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

## మానవతా సేవలో పోలీసు శాఖ



**మొదటి పేజీ తరువాయి...**నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.సమాజంలో వృద్ధులు, నిరాశ్రయులు,అనాథల సంక్షేమం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.వృద్ధుల సేవ చేయడం గొప్ప మానవతా ధర్మమని, వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు.అవసరమైన వారికి సేవలు అందించడంలో జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఎస్పీ గారి వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ శ్రీకాంత్ వృద్ధాశ్రమ సభ్యులు ఉన్నారు.

## సువిద్య పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలు

- అంతర్జాతీయ యోగాదినోత్సవం పురస్కరించుకొని ఘనంగా వేడుకలు
- యోగా చేయడం వలన అనారోగ్య సమస్యలు రావు
- శారీరక మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం లభిస్తుంది
- ప్రతి ఒక్కరూ కచ్చితంగా యోగా చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 20 :** ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణం లోని సువిద్య స్మార్ట్ స్కూల్లో పాఠశాల యజమాన్యం విద్యార్థులు మరియు పోషకుల చేత యోగా చేయించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు యోగా చేయటం ద్వారా శారీరక, ఆరోగ్య ,జ్ఞాపక శక్తి పెరుగుతుందని యోగా చేయటం ద్వారా మానసిక స్థితి మెరుగుపడి కండరాలు దృడపడటం మనిషి ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండటమే కాకుండా ఇలాంటి అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కాకుండా ఆరోగ్యంగా ఉంటారని ప్రతిరోజు యోగా చేయడం వలన ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం ఉండదు అంతేకాకుండా ఆయువు ప్రమాణాలను పెంచుకోవచ్చు.. ప్రతిరోజు మనం ఎన్నో ఒత్తిడిలను శారీరకంగా మరియు మానసికంగా ఎదుర్కొంటున్నాం.యోగా చేయడం వలన వాటిని ఉపశమనం లభిస్తుంది కావున ప్రతి ఒక్కరూ యోగా చేయాలి.. మరియు భారత ప్రధాని కూడా యోగా ద్వారా మేధా సంపత్తి పెరుగుదలతో పాటు ఆయుష్షు పెరిగిందని ప్రపంచానికి చాటి చెప్పి ప్రపంచ దేశాల ఆదినేతలకు యోగ విశిష్టత తెలిపి యోగా కు ప్రపంచ ఖ్యాతి తీసుకువచ్చి ప్రపంచ వ్యాప్తంగా యోగా డే నిర్వహించేవిదంగా చేశారన్నారు.

# విజిబుల్ పోలీసింగ్‌తోనే నేరాల నియంత్రణ సాధ్యం

**-మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 20 :** నేరాల నియంత్రణకు నిరంతర పెట్రోలింగ్ చేపట్టాలని మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ అన్నారు. శనివారం ఆయన మందమర్రి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన డీసీపీ, స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చూడాలని సూచించారు.స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పని తీరును పరిశీలించారు.రిసెప్షన్ సెంటర్ రికార్డులను తనిఖీ చేశారు. నమోదవుతున్న కేసుల వివరాలు,రౌడీషీటర్ల వివరాలు,నేరాల స్వభావం,కేసుల పురోగతి తదితర అంశాలను తెలుసుకున్నారు.రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.నేరాల నియంత్రణకు విజిబుల్ పోలీసింగ్ అత్యవసరమని, నిరంతర పెట్రోలింగ్‌తో పాటు ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. గంజాయి,ఇతర మత్తు పదార్థాల క్రయవిక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధికి సంబంధించిన వివిధ అంశాలను సీఐ రమేష్ డీసీపీకి వివరించారు.ఈ తనిఖీలలో బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, మందమర్రి సీఐ రమేష్,ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి మాటలకు.. చేతలకు పొంతన లేదు

**మొదటి పేజీ తరువాయి...**రకం ధాన్యానికైనా బోనస్ ఇస్తామని ప్రకటించి ఇప్పుడు సన్నరకానికి మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పడం రైతులకు వివక్ష గురి చేయడమేనన్నారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న ధాన్యం రకాన్ని ప్రభుత్వం ప్రకటించి సాగు చేయాయనడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో మాజీ సీఎం కేసిఆర్ పాలనలో మొత్తం ధాన్యాన్ని సేకరించారని, క్వింటాల్కు మూడు నుండి ఐదు కిలోల వరకు కోత విధించారన్నారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులోకి తీసుకవచ్చేందుకు ప్రభుత్వం దృష్టి సారించడం లేదన్నారు. రేవంత్ పాలన చూసి మేఘాలు కూడా మొఖం చాటేస్తున్నాయని, రైతులు, కూలీల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తాము ఖండిస్తున్నామని, రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, ప్రభుత్వం చెప్పిన పంటలనే సాగు చేయాలని చెప్పడం దారుణమన్నారు. కేసిఆర్ పాలనలో రైతుల పక్షాన ఢిల్లీలో ఉద్యమించామని, కాంగ్రెస్ ప్రభుత్వ దోపిడిని నిలదీస్తామని, రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. అనంతరం మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో రైతు రాజుగా కేసిఆర్ పాలన సాగిందని, కాంగ్రెస్ పాలనలో రైతులకు వెన్నుపోటు పొడుస్తున్నారని విమర్శించారు. ఎల్నినో ప్రభావంపై వాతావరణ శాఖ ముందుస్తుగా హెచ్చరించిన ప్రభుత్వం ఏలాంటి చర్యలు తీసుకోలేదని, సీఎం రేవంత్ రెడ్డికి వ్యవసాయరంగంపై అవగాహన లేదన్నారు. ఈ సమావేశంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, పిఏసిఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ విజయ లక్ష్మీ, పట్టణ, మండల అధ్యక్షులు అయిల్నేని ఆనంద్ రావు, అనిల్, బర్కాం మల్లేష్, తేలు రాజు, మాజీ ఎంపీపీ మాసర్తి రమేష్, కౌన్సిలర్ రాకేష్ నాయక్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, కల్లేపల్లి దుర్గయ్య, రాధాకిషన్ శీలం సురేందర్, అబ్దుల్ బారీ, రియాజ్ ఖాన్, నేహాల్, శ్రీధర్, మేక పవన్, అనురాధ, రూప తిరుపతి, ప్రణయ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

**మొదటి పేజీ తరువాయి...** దర్యాప్తులో నాణ్యతను పెంచాలని, ప్రతి కేసును శాస్త్రీయ ఆధారాలతో విచారించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అలాగే స్టేషన్‌లో నిర్వహిస్తున్న రిజిస్టర్లు, రికార్డులు, సిబ్బంది విధుల కేటాయింపు తదితర అంశాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, ట్రాఫిక్ చలానాలు, రోడ్డు భద్రతా కార్యక్రమాల అమలును పరిశీలించారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, వాహనాల పార్కింగ్ విధానం, ట్రాఫిక్ నియంత్రణ కోసం వినియోగిస్తున్న పరికరాల సామగ్రి పనితీరును తనిఖీ చేశారు.జిల్లాలో పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియంత్రణలో సాంకేతికత వినియోగాన్ని మరింత విస్తరించాలని సూచించారు. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ట్రాఫిక్ పోలీసుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.అదేవిధంగా తెలంగాణ పోలీస్ శాఖ చేపడుతున్న ఆరైవ్..ఆలైవ్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, ప్రజా సంఘాల సహకారంతో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, ఎస్ఐలు సదాకర్, కుమారస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువుల సరఫరాకు కేంద్రమే యాప్ ప్రవేశపెట్టింది

**మొదటి పేజీ తరువాయి...**మంజూరు కాగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన నిధులు ఇంకా మంజూరు కావడం లేదన్నారు.11 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్రం ఇచ్చి ఉంటే నేడు యాప్ పెట్టే అవసరం రాష్ట్రానికి లేదు అన్నారు.ఎంపీ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు అని అన్నారు.రాయికల్ మండలానికి 2 కోట్ల 30 లక్షల ఈజీఎస్ రోడ్లు ఉప్పు మడుగు,లింగపూర్ ధవన్ పల్లె,జగిత్యాల కండ్లపల్లి కిష్టం పేట రోడ్డు,మూటపల్లి కొత్త పేట డబల్ రోడ్డు,కొత్త పేట లింగాపూర్ వయా వడ్డెర కాలని ,లింగాపూర్ తాట్లవాయి డబల్ రోడ్డు మంజూరు కాగా త్వరలో పనులు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు.నా3 లిస్ట్ లో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం లో బిల్లు మంజూరులో కొంత ఇబ్బంది ఉందని కొంత సమయం నిర్మాణాలు చేపట్టవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి,కౌన్సిలర్ గంగాధర్, కో ఆప్షన్ ఇర్ఫాన్, ఎంపీడీవో చిరంజీవి,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు,వైస్ చైర్మన్ రమాదేవి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాయకులు రవీందర్ రావు, నాయకులు కోల శ్రీనివాస్,సురేందర్ నాయక్,అల్లె పురుషోత్తం,తంగెళ్ల రమేష్,మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్,ముఖీద్,సుదవేణి మురళి,రాజేష్,శివ, నవీన్,సర్పంచులు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వంశీకృష్ణకు బాధ్యతలు అప్పగిస్తున్న శివప్రసాద్

**మొదటి పేజీ తరువాయి...**

మాట్లాడుతూ తనపై నమ్మకంతో లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా నియామకా నికి సహకరించిన లైన్స్ క్లబ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సభ్యులందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి లైన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృత పరుస్తామన్నారు. ప్రజలకు లైన్స్ క్లబ్ సేవలను విరివిగా అందించేందుకు కృషి చేస్తానన్నారు. పర్యావరణ రక్షణ కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. క్లబ్బు సభ్యత్వం పెంచేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు డాక్టర్ చీకటి సంతోష్ కుమార్, తీగల వెంకటేశ్వరరావు,రాపెల్లి శ్రీధర్, మారం కుమార్, డాక్టర్ ఆనంద్ రెడ్డి, నగుబోతు రవీందర్, రాజేందర్, మోటూరి శ్రీనివాస్, జమీల్ అహ్మద్ లతోపాటు సీనియర్ జర్నలిస్టులు, న్యాయవాదులు, పెద్ద సంఖ్యలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఆరోగ్య భద్రత ఈ హెచ్ఎస్ ట్రస్ట్ భాధ్యత



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 20 :** ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య భద్రత ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ భాధ్యత అని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య అన్నారు.టిపిసిఏ అసోసియేషన్ జగిత్యాల జిల్లా స్థాయి సమావేశం జిల్లా కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు హరిఅశోక్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య హాజర య్యారు.ఈ సందర్బంగా నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన ఈహెచ్ఎస్‌కు సంబందించి ఉద్యోగులకు,పెన్షనర్లకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆర్థిక శాఖ మేనెల వేతనాల్లో 1.5శాతం కోత విధించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.భార్యా,భర్తలు ఉద్యోగులయినా ,పెన్షనర్లు అయినా ఇద్దరి నుంచి ప్రీమియం కట్ చేయవద్దని,ఉద్యోగులు ,పెన్షనర్ల భాగ స్వామ్యంతో కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం ఏర్పాటు అవుతున్న ట్రస్ట్‌లో లాభపేక్ష లేకుండా నిధులు దుర్వినియోగం కాకుండా అవసరం ఉన్న ఉద్యోగులకు,పెన్షనర్లకు రూపాయి ఖర్చు లేకుండా వైద్య సేవలు అందించడం ట్రస్ట్ ప్రాథమిక భాధ్యత అని పేర్కొన్నారు.జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పీఆర్సీ గడువు ముగిసి మూడేళ్లు అయినందున ఇంకా జాప్యం చేయక కమిషన్ రిపోర్ట్ అందుకొని పీ ఆర్ సీ అమలు చేయాలని, పెండింగ్ డి. ఏ. లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావు, ఎం. డి. యాకూబ్, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షులు కుందేళ్ల మురళి, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి. రాజేశ్వర్, ధర్మపురి అధ్యక్షులు కండ్లె గంగాధర్, కార్యదర్శి దుబ్బే శం,రాయికల్ అధ్యక్షులు రాములు, మల్యాల అధ్యక్షులు ఎం. డి. యాకూబ్, కార్యదర్శి వీరా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చికుక్క స్వైర విహారం

**-11 మందికి గాయాలు**

**-గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 20 :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పోతారం గ్రామంలో పిచ్చికుక్క స్వైర విహారం చేసి 11 మందికి పైగా గాయపరిచింది. ఈ ఘటనతో గ్రామంలో భయాందోళన నెలకొంది. గాయపడిన వారిని స్థానికులు వెంటనే జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. బాధితులకు అవసరమైన అన్ని మందులు, వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య వసతులు, మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గాయపడిన వారందరికీ రేబీస్ వ్యాక్సిన్ అందించినట్లు చెప్పారు. ప్రభుత్వం వీధి కుక్కలకు వ్యాక్సినేషన్‌తో పాటు సంతాన నియంత్రణ చర్యలు చేపడుతోందని వెల్లడించారు. గ్రామాల్లో సంచరించే అనుమానాస్పద కుక్కల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్నారులను జాగ్రత్తగా చూసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మున్నూరు కాపుల అభివృద్ధికి కృషి చేస్తా

**-మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ శ్రీరామ్ చక్రవర్తికి ఘన సన్మానం**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 20 :** మున్నూరు కాపు కుల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు.తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల ఎన్నికైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ని జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్‌లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల టౌన్ మున్నూరు కాపుసంఘం అధ్యక్షులు చిట్ల రవీందర్,కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో చైర్మన్ శ్రీరామ్‌చక్రవర్తిని సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘంటౌన్ అధ్యక్షులు చిట్ల రవీందర్, ప్రధాన కార్యదర్శి తోట మల్లికార్జున్ ఉపాధ్యక్షులు అయ్యోరిసుధాకర్,వడ్నాల మహేష్,తీగల సూర్యప్రసాద్,సంయుక్త కార్యదర్శి గుగ్గిళ్ళ శేఖర్,ములాసపు ప్రభాకర్,ఏనుగుల రాజేందర్, కార్యదర్శి జంగిలి గోపి, న్యాయ సలహాదారులు పుప్పాల అశోక్, ముఖ్య సలహాదారులు మాజీ జిల్లా అధ్యక్షులు మున్నూరు కాపు సంఘంబాదినేని రాజేందర్, పిట్ట ధర్మరాజు, సిద్ధి దశరథం, కూతురి శేఖర్, కొలగాని రెడ్డి, కొలగాని శ్రీను, కార్యవర్గ సభ్యులు గోలి మల్లారెడ్డి, భారతపు గంగాధర్, మామిడి మల్లయ్య, బొక్కల నరసయ్య, అయ్యోరి రాజన్న, పాదం శంకర్, బూసి రాములు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ, మున్నూరు కాపు కుల అభివృద్ధికి, యువత సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# తండాల్లో దాడులు నిర్వహించిన ఎక్సైజ్ పోలీసులు

**-ముగ్గురు నిందితులపై కేసు నమోదు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 20 :** ఎల్లారెడ్డిపేట మండలం లోని గుండారం,రాజన్నపేట, కిష్టు నాయక్ తండాల్లో శనివారం జిల్లా ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు డీటీఎఫ్ ఎస్సై శైలజ, సిరిసిల్ల ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సిబ్బందితో కలసి దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో ముగ్గురు నిందితులను గుర్తించి వారి వద్ద నుండి 12 లీటర్ల పానకం,20 కిలోల బెల్లం,3 కిలోల పటిక,ఒక హోండా ద్విచక్ర వాహనాన్ని స్వాదీనం చేసుకున్నారు. 200 లీటర్ల వాష్‌ను ధ్వంసం చేసి ముగ్గురు నిందితుల పై కేసు నమోదు చేసినట్లుగా ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపినారు.నాటు సారాయి తయారీకి సంబంధించి ఎలాంటి ముడిసరకు కలిగిఉన్నా,రవాణా చేసినాకఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అక్రమంగా కెనాల్ మట్టి తరలింపు...!

**- జెసిబి, ట్రాక్టర్ పట్టుకుని పోలిస్ స్టేషన్ తరలించిన ఎస్సారెస్పీ అధికారులు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (20) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని డబ్బ గ్రామ శివారులో శ్రీరామ సాగర్ కాలువ మట్టిని అక్రమంగా తరలిచిన జెసిబి, ట్రాక్టర్ ను ఎస్సారెస్పీ డిఈ మురళి, ఎఇ సాజీత్, చెతన్‌లు పట్టుకుని ఇబ్రహింపట్నం పోలీసు స్టేషన్‌కు తరలించినట్లు అదికారులు తెలిపారు.డబ్బు గ్రామ శివారులో నిజామాబాద్ జిల్లా మైర్తాడ్ మండలం ఉప్పులురుగ్రామనికీ చెందిన మగ్గిడి బస్కర్ గత రెండు రోజులుగా మెరం తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సారెస్పీ అదికారులు తెలిపారు. అక్రమంగా ఎస్సారెస్పీ అస్తుల ధ్వంసం చెసె వారిపైన కేసులు నమోదు చెస్తామన్నారు.

## క్యాన్సర్ బాధితునికి మెరుగైన వైద్యం అందించాలి

**-క్యాన్సర్ బాధిత వైద్యం కోసం ఎమ్మెల్సీ రమణ సిఫారసు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 20 :** జగిత్యాల పట్టణానికి చెందిన నిరుపేద దివ్యాంగుడు గట్ల రాజేశ్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులు జగిత్యాల పర్యటనలో ఉన్న ఎలగందుల రమణ ను శనివారం జగిత్యాలలోని వారి క్యాంపు కార్యాలయంలో కలిసి సమస్యను వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ ఎల్ రమణ హైదరాబాద్‌లోని బసవతారక క్యాన్సర్ ఆస్పత్రి వైద్యులకు ఫోన్ చేసి రాజేశ్‌కు మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా రమణ వైద్యులను కోరారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని ప్రత్యేకంగా పర్యవేక్షించి త్వరగా కోలుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ, మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యంరావు, బెజ్జంకి కిషన్‌రావు, మాజీ ఎంపీపీ మంగళరపు మహేశ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ దయ్యాల మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ రాజన్న, మర్రిపెల్లి నారాయణ గౌడ్, ఎం.డి. రుక్కు భాయ్, పులి మల్లేశం గౌడ్, వనమాల నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఢీకొని వ్యక్తి మృతి



**చురకలు విలేకరి, మల్లాపూర్,జూన్ 20 :** ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొనడంతో చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది.ఎస్సై ఎ. అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..మృతుడు మల్లాపూర్ మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామానికి చెందిన షేక్ కాశిం (19) తన ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి బయటకు రాగా బస్టాండ్ సమీపంలో మెట్ పల్లి వైపు వెళ్తున్న ం+010019 గల ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టగా వ్యక్తికి తీవ్ర గాయలవ్వగా శుక్రవారం ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి తండ్రి షేక్ నన్నేసాబ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా ఎడిపెళ్ళి మురళి

**- 16 సంఘాల సభ్యులతో నూతన గ్రామ అభివృద్ధి కమిటీ కార్యవర్గం ఏర్పాటు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (20) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ 2026-27 నూతన కార్యవర్గం శనివారం ఏర్పాటు జరిగింది. 16 కుల సంఘాల సభ్యుల సమావేశం అనతరం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా ఎడిపెళ్ళి మురళి, ఉపధ్యక్షుడీగా మెగిలి దేవదాస్ ,కోశాధికారిగా అన్నరపు రాజరెడ్డి,రెటర్ గా పెంట మహేష్‌లను ఎకగ్రివంగా ఎన్నుకున్నారు.కార్యవర్గ సభ్యులు గా అంకతి రాజలింగం,కుమ్మరిపెళ్ళి మల్లేశం,పల్లి పెద్దులు,జిల్లా అనందం ,అల్లెపు మహేష్,మాలేపు లక్ష్మణ్, సిలివేరి మహేష్,అక్కపెళ్ళి గంగాధర్, కనపర్తి నరేష్,పట్నం నర్సయ్య,గుడ్ల శ్రావణ్,మగ్గిడి గంగాధర్లు నియమకం అయ్యారు.అనంతరం గ్రామంలోని అతిపురతన శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి అలయంలో ప్రత్యేకపుజలు నిర్వహించారు.అర్చకులు పాలిక మణిదిపక ఆచార్య ప్రత్యేక అర్చనలు చేసి ఆశీర్వచనం చేశారు.నుతనంగా ఎన్నికైన అభివృద్ధి కమిటీని పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నుతనగా నియమకం అయిన కార్యవర్గం సవత్సరం పాటు గ్రామ అభివృద్ధి కోసం కృషిచేస్తుతుంది.

**గ్రామాభివృద్ధి నిరంతరం కృషిచేస్తా....అధ్యక్షుడు ఎడిపెళ్ళి మురళి**

వేములకుర్తి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ గ్రామాన్ని అన్నికుల సంఘల,పార్టీల నాయకుల సహకారంతో ప్రజల అభివృద్ధి రైతుల సమస్యల పరిషారం కోసం ముందుండి గ్రామాన్ని రంగాల్లో అభివృద్ధి జరిగేలా చూస్తు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తాను.

**అధ్యక్ష కార్యవర్గ సభ్యులకు సన్మానం....**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో 2026-27సంవత్సరం కోసం నియామకమైన గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎడిపెళ్ళి మురళి,ఉపధ్యక్షుడు మెగిలి దేవదాస్,కోశాధికారి అన్నరపు రాజరెడ్డి, రైటర్ పెంట మహేష్ గౌరవకమిటి సభ్యుల ను యామపుర్ సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న, సర్పంచ్ తరి రామనుజం,ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య,ఆలయ కమిటీ చైర్మన్ కోటగిరి కిరణ్,మాజీగ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గుమ్మల గంగన్న, ఎడిపెళ్ళి గంగరెడ్డి,నాయకులు పెంట లింబద్రి,వార్డు సభ్యులు దోనికెన రాజెష్ గ్రామస్తులు,యువకులు శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో రాధారపు ప్రకాష్, బురి లక్ష్మీనారాయణ,కుంచాల రాజన్న, ఎడిపెల్లి శ్రీనివాస్,పుప్పాల రాజేష్, ఎడిపెళ్ళి రాజరెడ్డి,కోత్తురి ఉదయ్ ,రౌతు రాజేంధర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేసింది

**-మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి**



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 20 :** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ను దగా చేసిందని ఉమ్మడి కరీంనగర్ మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో స్థానిక ఎస్వెచ్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ అయ్యోరి రాజేష్ కుమార్,ఇతర నాయకులతో కలిసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో కామారెడ్డి రైతు డిక్లరేషన్ పేరున మోసం చేసింది రైతులకు కేసీఆర్ రెండు పంటలకు రైతు బంధు ఇస్తే మేము మూడు పంటలకు రైతు బంధు ఇస్తామని అలాగే ఏ పంట పండించిన బోనస్ ఇస్తామని అలవి కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.ఇప్పుడేమో రైతులకు మొండి చేయి చూపెడుతుంది .గతంలో 33 రకాల పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు 7 రకాల పంటలకు మాత్రమే బోనసు ఇస్తామని ప్రకటించి క్యాబినెట్ మీటింగ్ జరిగిన అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కేంద్రం ఎంత మేరకు పంట కొనుగోలు చేయమంటే మేము అంత మాత్రమే పంట కొనుగోలు చేస్తామని చెప్పడం జరిగింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతులకు పిడుగు లాంటి వార్త చెప్పడం తో రైతులు ఆందోళన లో వున్నారు.ఇప్పుడు ఏ పంట పండించాలి ఒకవేల పండించి న పంట కొనుగోలు చేయకుంటే మా పరిస్థితి ఏమిటి అని అయోమయ పరిస్థితిలో ఉన్నారు. రైతులకు కనీసం ఈ రాష్ట్ర ప్రభుత్వం యూరియా బస్తాలు సరిగా సరఫరా చేయలేని పరిస్థితిలో ఉన్నారు.ఎకరానికి 2యూరియా బస్తాలు ఇస్తారట ఇప్పుడు ఒక బస్తా ఇస్తే వచ్చే నెలలో ఒక బస్తా తీసు కోవాలట అవి కూడా యాప్‌లద్వారా తీసుకోవాలని నిబంధనలు పెట్టడం వలన చదువురాని స్మార్ట్ ఫోన్లు లేని రైతుల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు.రైతులు కేసీఆర్ పాలనలో సంతోషంగా పంటలు పండించడం జరిగింది. వారికీ సకాలంలో రైతు బంధు, యూరియా అందింది.ఎద్దు ఏడ్చినా వ్యవసాయం రైతు ఏడ్చినా రాజ్యం ఎప్పటికి బాగుపడదని కావున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి రైతులకు న్యాయం చేయాలని లేనిచో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని బిఆర్ పార్టీ పక్షాన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సంగి సత్తెమ్మ ,పట్టణ కన్వీనర్ బండారి రంజిత్, వెల్గటూర్,బుగ్గారం, ఎండపెల్లి, ధర్మారం మాజీ మండల అధ్యక్షులు రాంచందర్ గౌడ్,మహేష్, సింహాచలం జగన్,రామడుగు రాజేష్, రాచూరి శ్రీధర్ , గొస్కుల జలంధర్ మరియు మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొహరం (పీరీల) పండుగను జూన్ 27న నిర్వహించాలి

**-శాంతియుత వాతావరణం లో పండుగజరుపుకోవాలని పోలీసుల సూచన**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూన్ 20 :** రాబోయే మొహరం (పీరీల) పండుగ సందర్భంగా కోరుట్ల మున్సి పాలిటీతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. శని వారం కోరుట్ల సీఐ కె.లక్ష్మీ నారాయణ, ఎస్ఐ ఎం.చిరంజీవి సమక్షంలో పీరీల నిర్వహణ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మొహరం పండుగను ఈ నెల 27వ తేదీ శనివారం రోజునే నిర్వహించాలని సూచించారు.పండుగ సందర్భంగా హిందూ,ముస్లిం సోదరులు పరస్పర సహకారంతో,సామరస్య వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా వేడుకలను నిర్వహించుకోవాలని అధికారులు కోరారు. కొన్ని గ్రామాలు, ప్రాంతాల్లో కొందరు పొరపాటున జూన్ 26వ తేదీ శుక్రవారం పీరీల పండుగ నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం అందిందని, అలాంటి వారిని పిలిపించి పండుగను అధికారికంగా నిర్ణయించిన జూన్ 27వ తేదీన మాత్రమే నిర్వహించాలని అవగాహన కల్పించినట్లు తెలిపారు. అలాగే గ్రామ సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు తమ పరిధిలోని ప్రజలకు ఈ విషయాన్ని తెలియజేసి, మొహరం పీరీల పండుగ కార్యక్రమాలు శనివారం, జూన్ 27వ తేదీన మాత్రమే జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలందరూ పరస్పర గౌరవం, సామ రస్యంతో పండుగను జరుపుకుని శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని ఎస్ఐ ఎం. చిరంజీవి విజ్ఞప్తి చేశారు.

## రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి



**చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్, జూన్ 20 :** ప్రస్తుత వాతావరణ పరిస్థితిలో ఎలినోన్ ప్రభావం ఉండటంతో వర్షాలు లేనందున్న పంటలకు నీటి సరఫరా కోసం నిరంతర విద్యుత్ అందించాలని శనివారం మండలంలోని జగ్గాసాగర్ రైతులు విద్యుత్ ట్రాన్సకో డిఈ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భం గా గ్రామ రైతులు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వర్షాలు లేక పంటలు పండించాడనికి భూగర్భజలాలపైన ఆధారపడి ఉన్న రైతుల వ్యవసాయం చేయడానికి పంట పొలాలకు ఆలస్యం అయినా నేపథ్యంలో 18 గంటల నిరంతర విద్యుత్ అందించాలని తెలిపారు.ఎలినోవా ప్రభావం తో వర్షాలు లేక రైతులకు ఇబ్బందిగా మారుతుందని వర్షకాలం పంటల కోసం నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కోరారు.కమిటీ సభ్యులు పిడుగు అంజయ్య,తోకల శ్రీను,మానలా రాజేష్,గడ్డం రాజారెడ్డి, కుంభం మల్లేష్, ఏనుగు ప్రతాప్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి మృతి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (20) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన జంగిలి పెద్దోళ్ల చిన్న నర్సయ్య (43) ఉరివేసుకుని మృతిచెందినట్లు ఇబ్రహింపట్నం ఎస్ ఐ నవిన్ కుమార్ తెలిపారు. శనివారం అయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మృతుడు గత కొంతకాలంగా మధ్యానికి బానిసై ప్రతిరోజు మద్యం తాగి ఇంటికి వస్తున్న గా తరచు అతనికి అతని భార్య అయినా జంగల్ కవిత మధ్య గొడవలు జరిగేవి మృతుడికి ఇద్దరు కూతుర్లు జంగిలి నితిషా 17 సంవత్సరాలు మరియు జంగిలి నందిగా 15 సంవత్సరాలు అన్నవారు సంతానంగా కలరు వారికి ఇంకా వివాహం అవ్వలేదని రోజు ఇలా తాగి వస్తే ఎలా అని అతని భార్య అయిన కవిత అతని మందలించగా మనస్థాపన చెందిన మృతుడు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లోని దూలానికి నైలాన్ తాడుతో ఉరి వెసుకోని మృతిచెందాడు. మృతుడి మరణ పై ఎవరికి ఎవరిపైన ఎలాంటి అనుమానం లేదని మృతుడి అన్న కొడుకు అయిన జంగిలి నితీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇబ్రహింపట్నం ఎస్.ఐ తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**-ఏడుగురు అరెస్ట్.. నగదు, సెల్‌ఫోన్లు, బైకులు స్వాధీనం**



**చురకలు ప్రతినిధి కోరుట్ల,జూన్ 20 :** శుక్రవారం అర్ధరాత్రి అల్లమియగుట్ట సమీపంలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే సమాచారం అందడం తో కోరుట్ల ఎస్ఐ చిరంజీవి ఆధ్వర్యంలో పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.20,500 నగదు, ఏడు సెల్‌ఫోన్లు, ఏడు మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పట్టణం పరిసర ప్రాంతాల్లో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఉంచుతున్నామని, పేకాట, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరుగుతున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.

# ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి

**-గంజాయి,అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలి**
**-గంభీరావుపేట పోలీస్ స్టేషన్ నితనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 20 :** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరిచే దిశగా శనివారం గంభిరావుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కేసుల పురోగతి,పెండింగ్ దర్యాప్తులు,స్టేషన్ రికార్డులు,సిబ్బంది హాజరు,రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ....ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తు బాధితులకు చట్టపరిధిలో న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు.విధినిర్వహణలో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆదేశించారు.నేనుసైతం కార్యక్రమంలో భాగంగా పట్టణాల్లో, గ్రామాల్లో ప్రజలకు నేరాల నియంత్రణలో,కేసుల చేదనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత వివరిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా పోలీస్ అధికారులు,సిబ్బంది గ్రామాలను సందర్శిస్తు ప్రజలతో మమేకం అవుతూ సైబర్ నేరాలు,రోడ్డు భద్రత నియమాలు ,గంజాయి,డ్రగ్స్ వలన కలుగు అనర్ధాలపై విస్తృతంగా అగహన కల్పించాలన్నారు.గ్రామాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు,గంజాయి అక్రమ రవాణా,అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలన్నారు.పెట్రోలింగ్ సమయంలో అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులను తనిఖీ చేయడంతో పాటు రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి, ప్రస్తుతం వారి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.ఎస్పీ గారి వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు హామీలను విస్మరించింది

**-బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 20 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆరోపించారు. శనివారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతులకు అమలు కాని హామీలను ఇచ్చి మోసపూరిత మాటల తో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం లోకి వచ్చిన తర్వాత రైతులకు ఇచ్చిన గ్యారంటీలు,హామీలను పూర్తిగా మర్చిపోయి మోసం చేశారని విమర్శించారు.6 గ్యారంటీలు,420 హామీలతో రైతులకు సంబంధించిన రైతు భరోసా,రైతు బీమా,రైతు రుణమాఫీ,భువనస్ లాంటి గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడ్డ 100 రోజుల్లోనే పూర్తిస్థాయిలో అమలు చేస్తామని బోగస్ మాటలు చెప్పి గద్దెనెక్కిన ప్రభుత్వం నేటికీ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు సరిపోయే విధంగా సాగునీటితో పాటు నాణ్యమైన విద్యుత్ అందించిందన్నారు. ఇప్పుడు తెలంగాణలో ఆ పరిస్థితులు లేవని తెలిపారు.కనీసం రైతుల నుండి మద్దతు ధరకు ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయలేని పరిస్థితి తలెత్తిందని ఆరోపించారు.రైతులకు సరైన సమయంలో యూరియా కూడా సరఫరా చేయడం లేదన్నారు.పంట ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నిలదీస్తున్న రైతులను అధికార బలంతో అణచివేసి అక్రమ కేసులు బనాయించి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పనితీరును మార్చుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన అన్ని గ్యారెంటీలతోపాటు హామీలను అమలు చేయడమే కాకుండా రైతుల నుండి ఎలాంటి ఆంక్షలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. రైతులకు సరిపడా యూరియా కూడా అందించాలన్నారు. ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించినట్లయితే రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బి. నిరంజన్ గుప్తా, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ టి. సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ బి. సుదర్శన్, సీనియర్ నాయకులు సుందర్ రావు, నూనేటి సత్యనారాయణ,సింగం గణేష్ గౌడ్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలి

**-విద్యాశాఖ అధికారులకు బీ ఆర్ ఎస్వీ వినతి పత్రం**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 20 :** బెల్లంపల్లి మండలంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల ను కల్పించాలని కోరుతూ శనివారం బెల్లంపల్లి మండల విద్యాధికారి కార్యాలయంలో బీఆర్ఎస్వీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బడికల శ్రావణ్ మాట్లాడుతూ బెల్లంపల్లి మండలంలోని ప్రైవేట పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న విద్యాసంస్థల యాజమాన్యాలకు వత్తాసు పలుకుతుందని విమర్శించారు.అధిక ఫీజుల వసూళ్ల నియంత్రణ కోసం కమిటీ వేస్తామన్న ప్రభుత్వం ఇప్పటి వరకు కమిటీ ఏర్పాటులో జాప్యం చేయడం సరైనది కాదన్నారు.ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని బీఆర్ఎస్వీ తరపున డిమాండ్ చేశారు.బెల్లంపల్లి పట్టణం లోని కాల్ టెక్స్ ఏరియాలో ఒక పాత ప్రైవేటు పాఠశాల కొనుగోలు చేసి ఆ పాఠశాలను పాత పేరుతో నడపకుండా తవక్కల్ విద్యాసంస్థలు అని పేరు మార్చి నడుపుతూ విద్యార్థులను, తల్లి దండ్రులను మోసం చేస్తున్న తవక్కల్ పాఠశాలను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.లేనట్ల యితే బి ఆర్ ఎస్వీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు ఆడెపు అరుణ్, ప్రధాన కార్యదర్శి బుద్ధార్థి సుమంత్, కార్యదర్శి వడ్డేపల్లి నితీష్, బడికల ప్రణీత్,ఇనగందుల సాయి కిరణ్, గడ్డం శివ,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# అందరం యోగా చేద్దాం ఆరోగ్యంగా ఉందాం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట,జూన్ 21 :** ఆదివారం తేదీ 21-06-2026 న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని అందరూ యోగా చేయాలని ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యమే మహాభాగ్యము అని యోగా మాస్టర్ దుంపెన రమేశ్ అన్నారు.ఈ సందర్భంగా యోగా మాస్టార్ దుంపెన రమేశ్ మాట్లాడుతూ ఎక్కువమంది ఊబకాయంతో బాధపడుతూ బి.పి,షుగర్లతో చిన్న వయసులోనే యువత అనారోగ్యం పాలవుతున్నారనీ పాఠశాలల్లో, కళాశాలల్లో,విశ్వవిద్యాలయాల్లో యోగా గురువులను నియమించి ప్రతి రోజు ఒక తరగతి నిర్వహించాలనీ ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని,విద్యలో యోగాను పాఠ్యాంశంగా చేర్చి బోధించాలని,నేటి పిల్లలను రేపటి భావి పౌరులుగా తయారు చేయాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని చేసి యోగా ప్రపంచాన్ని తయారు చేసుకోవాలన్నారు.

# యోగాతో మానసిక ప్రశాంతత

**-మందమర్రి జిఎం ఎన్.రాధాకృష్ణ**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 20 :** యోగాతో మానవ జీవితంలో మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం ఏర్పడుతుందని మందమర్రి సింగరేణి జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని జిఎం కార్యాలయంలో ఘనంగా యోగా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిఎం రాధాకృష్ణ సింగరేణి ఉద్యోగులు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్మెంట్ల లో అంతర్జాతీయ యోగ దినోత్సవం విస్తృతంగా జరిపించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవనంలో యోగాను భాగం చేసుకోవాలన్నారు. సంస్థ ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ మరింత ప్రగతి సాధిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏరియాలోని వివిధ విభాగాల అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, జిఎం కార్యాలయ సిబ్బంది పెద్ద ఎత్తున యోగాసనాలు వేశారు. అనంతరం యోగ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్ ఓ టు జి ఎం ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సి ఎం ఓ ఏ ఐ జాయింట్ సెక్రెటరీ రవి, డీజీఎం పర్సనల్ సిహెచ్. అశోక్, సీనియర్ పిఓ సత్యనారాయణ, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ గీతిక, యోగ ట్రైనర్ శంకర్, జిఎం కార్యాలయ అధికారులు,ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం....



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 20 :** కోర్టు కేసుల పరిష్కారంలో రాజీమార్గమే రాజమార్గమని ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి యేగి జానకి తెలిపారు. శనివారం స్థానిక కోర్టులో నిర్వహించిన నేషనల్ లో ఆదాలథ్ లో 630 కేసులు పరిష్కారం అయ్యాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ తోపాటు ఇతరత్రా 630 కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కారం అయ్యాయి. ఈ కార్యక్రమంలో ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏలపాటి రామ్ నర్సింహారెడ్డి, ఎస్ఐలు జి.మహేష్, పి.ఉదయ్ కుమార్, ఎం.రవీందర్ న్యాయవాదులు ఎజిపి ఇమ్మడి శ్రీనివాస్, రామడుగు రాజేష్, రౌతు రాజేష్, బత్తిని ఇంద్రకరణ్, జాజాల రమేష్, గడ్డం సత్యనారాయణరెడ్డి శరత్, తదితరులున్నారు.

# రైతులను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## -బిఆర్ఎస్ నేతల ధ్వజం



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 20 :** ఎన్నో ఎన్నికల హామీలు ఇచ్చి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని బిఆర్ఎస్ నేతలు విమర్శించారు.ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్,సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండారెడ్డి శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాడు పదేళ్ల అధికారంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం రైతులకు సాగునీరు ఇచ్చిందని,మిషన్ కాకతీయ తో చెరువులను బాగు చేసిందని, ఎరువుల కొరత లేకుండా చేసిందని, కొత్త ప్రాజెక్టులు నిర్మించి నిరంతర నీటి సరఫరా చేసిందని,కొత్త విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు నిర్మించి నిరంతర విద్యుత్ సరఫరా చేశారని,చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేశారని, విత్తనాల కొరత లేకుండా చేశారని గుర్తు చేశారు. నేడు కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియదని,మొబైల్ యాప్ ఏర్పాటు చేసి రైతులకు యూరియా ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు.మేడిగడ్డ ప్రాజెక్టుకు కావాలని మరమ్మతులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలస్యం చేసిందని తద్వారా ఎల్నినో ప్రభావంతో తెలంగాణలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఆటో డ్రైవర్ కు చెప్తే యూరియా తీసుకువచ్చి ఇంట్లో వేసే వాళ్ళని కానీ నేడు యూరియా కోసం దుకాణాల ముందు చెప్పులు పెట్టాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు.ఎంత కరువు వచ్చినా ఎదుర్కొనేందుకు నాడు కాలేశ్వరం ప్రాజెక్టు కడితే దాన్ని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. ఇప్పటికీ రైతుల ధాన్యం కొనుగోలు చేయలేదని,కేంద్రం చెబితేనే కొంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం దారుణమని అన్నారు. ఇతర వాణిజ్య పంటలను కూడా ప్రభుత్వం కొనడం లేదని తద్వారా రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ 30 వేల కోట్ల రైతుబంధు రైతులకు ఎగవేసిందని విమర్శించారు. కరోనా సమయంలోను నాడు కెసిఆర్ ధాన్యాన్ని కొనుగోలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో అన్ని రకాలుగా విఫలమైందని విమర్శించారు.నాడు రైతులు ఎన్నికల హామీలు నమ్మి కాంగ్రెస్కు ఓటు వేశారని వారిని నట్టేట ముంచుతున్నారని అన్నారు.మేడిగడ్డలో కుంగిన రెండు పిల్లర్లను నిర్మిస్తే ఈపాటికి తెలంగాణలో మూడు పంటలకు నీళ్లు ఇచ్చే పరిస్థితి నెలకొనేదని అన్నారు. రైతు బీమా కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరచి రైతు బీమా అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న రైతుబంధు అందరూ రైతులకు చెల్లించాలని, నిరంతరాయంగా కరెంటు ఇవ్వాలని, యూరియా కొరత లేకుండా చూడాలని, విత్తనాల కొరత లేకుండా చూడాలని, ధాన్యం చివరి గింజ వరకు కొనాలని, వెంటనే రైతుల అకౌంట్లో డబ్బులు వేయాలని బండ శ్రీనివాస్ కొండల్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ నేతలు సురేందర్ రెడ్డి, డాక్టర్ ఐలయ్య, తాళ్లపల్లి శ్రీనివాస్, తులసి లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవ చేయడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

## -ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలవాలి
## -లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా. కె. చంద్రశేఖర్ ఆర్య
## -ఘనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ న్యూ శాయంపేట 'ఇన్‌స్టాలేషన్' కార్యక్రమం



**చురకలు ప్రతినిధి, హనుమకొండ జూన్ 20 :** ఆపదలో ఉన్న ప్రతి మానవునికి సేవ చేయడమే లయన్స్ క్లబ్ పరమ లక్ష్యమని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కె. చంద్రశేఖర్ ఆర్య పిలుపునిచ్చారు. హన్మకొండ న్యూ శాయంపేటలోని లయన్ భవన్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ న్యూ శాయంపేట రెండవ 'ఇన్‌స్టాలేషన్' కార్యక్రమం శుక్రవారం రాత్రి అత్యంత ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిస్ట్రిక్ట్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం నూతన కార్యవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించారు.

**నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం**

లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ న్యూ శాయంపేట నూతన అధ్యక్షునిగా జన్నపరెడ్డి అశోక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఉస్మాన్ పాషా, కోశాధికారిగా జూకంటి శ్రీనివాస్ ప్రమాణస్వీకారం చేశారు. వీరితో పాటు క్లబ్ నూతన కార్యవర్గ సభ్యుల చేత కూడా డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా. చంద్రశేఖర్ ఆర్య , లయన్ రేవూరి రమణారెడ్డి లు లయన్స్ క్లబ్ నిబంధనల ప్రకారం అధికారికంగా ప్రమాణస్వీకారం చేయించి, శుభాకాంక్షలు అందజేశారు.

**మానవ సేవయే మాధవ సేవ**

ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ.. సమాజంలో వెనుకబడిన,నిరుపేద వర్గాల అభ్యున్నతికి,ఆపదలో ఉన్న వారికి తక్షణ సహాయం అందించడంలో లయన్స్‌క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని కొనియాడారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సేవా దృక్పథంతో మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలను చేపట్టాలని,న్యూ శాయంపేట క్లబ్ కీర్తిని ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.నూతన అధ్యక్షుడు జన్నపరెడ్డి అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ, సభ్యులందరి సహకారంతో ఈ ప్రాంతంలో అనేక ఉచిత వైద్య శిబిరాలు, నిరుపేదలకు నిత్యావసరాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తామని అండగా ఉంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో లయన్ నరహరి సుధాకర్ రెడ్డి లయన్ ముచ్చ రాజిరెడ్డి, డాక్టర్ కే సుధాకర్ రెడ్డి,పాము శ్రీనివాస్ చొప్పరి సోమయ్య వెంకటసుబ్బయ్య శ్యాంసుందర్,వెంకట్ రెడ్డి,శారద, తిరునగరి నరేందర్,టివి.రాజుగౌడ్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు,వివిధ క్లబ్బుల పదాధికారులు,న్యూ శాయంపేట క్లబ్ సభ్యులు,స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మరణించి.... చూపునిచ్చింది..!

## -బింగి శారద కళ్ళు సజీవం

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 20 :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ అరుణ్ అక్క నగర్ కు చెందిన బింగి శ్యామల (64) శనివారం అనారోగ్యంతో మరణించినప్పటికీ తన కళ్ళతో మరో ఇద్దరికి చూపునిచ్చింది. వివరాలిలా ఉన్నాయి. బెల్లంపల్లి జగత సేవా సంస్థ సభ్యులు డోలు సుకుమార్ బింగి శ్యామల కుటుంబ సభ్యులను నేత్రదానానికి ఒప్పించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న శ్యామల కుటుంబ సభ్యులు ఆమె కళ్ళను ఇతరులకు దానం చేసేందుకు ముందుకు వచ్చారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ మృతురాలు శ్యామల కంటి కార్నియాను సేకరించారు. జనహిత సేవాసమితి అధ్యక్షులు ఆడెపు సతీష్ మాట్లాడుతూ బింగి శ్యామల మృతి బాధాకరమని, శ్యామల భర్త బింగి సత్యం, బింగి శ్రీనివాస్, బింగి రవీందర్ , కూతురు శైలజ, దుఃఖంలో కూడా ఆమె నీ ప్రాణం దానం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రజలందరి స్ఫూర్తితో జనహితసేవ సమితి 22 నేత్రదాన కార్యక్రమాలను నిర్వహించిందని చెప్పారు. ప్రజలు అపోహలు నేత్ర, అవయవ, శరీర



దానాలకు ముందుకు రావాలని కోరారు. బింగి శ్యామల నేత్రాలను స్వీకరించిన అనంతరం మీ కుటుంబ సభ్యులకు ఎల్ వి ప్రసాద్ ఐ బ్యాంకు అందించిన నేత్రదాన సర్టిఫికెట్ ను అందజేశారు.

# పంట అవశేషాలను కాల్చకుండా భూమిలోనే కలియ దున్నాలి




**చురకలు ప్రతినిధి,మంథని,జూన్ 20 :** పంట అవశేషాలను కాల్చకుండా భూమిలోనే కలియ దున్నాలని ఎల్ ఆర్ ఏ ఫీల్డ్ ఆఫీసర్ రాజశేఖర్ పేర్కొన్నారు. శనివారం మంథని మండలం పోతారం గ్రామంలో ల్యాండ్ మార్క్ రీసన్ అగ్రి ప్రాజెక్టులో భాగంగా భూసార పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని పెంపొందించడం కోసం పశువుల పెంట, చెరువు మట్టి, నవధాన్యాలు సాగు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులకు సాయిల్ హెల్త్ కార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్లు రాజశేఖర్, రాజు, సంతోష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రమయేవ జయతే..!

## -పని స్థలంలోనే అందరితో కలిసి భోజనం చేసిన పొన్నం సునీత-అనిల్‌గౌడ్




**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 20 :** కూలీలతో పని చేయించడం గొప్ప కాదు.. వారి శ్రమను గుర్తించడం అంతకన్నా గొప్ప శ్రమైక జీవన సౌందర్యలో ఉన్న ఆనందం ఎందులోనూ ఉండదు. మండుటెండలో రెక్కలు ముక్కలు చేసుకుని, చెమోడ్చి పనులు చేసిన ఉపాధి కూలీల శ్రమను గుర్తించిన మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత--అనీల్‌గౌడ్.. వారికి శనివారం భోజన ఆతిథ్యం ఏర్పాటు చేశారు. గ్రామంలో వంద రోజుల పని చేసి గ్రామానికి ఉపయోగపడే వేపుంట చెరువులో ఫిష్‌పాండ్ తవ్వకం పనులు పూర్తి చేయడంతో ఉపాధి హామీ కూలీలకు స్థానిక సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ భోజనాలు ఏర్పాటు చేశారు. చేపల పెంపకం కోసం కొలను నిర్మాణం వేగంగా ముగించిన కూలీలను సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు. వారి కష్టాన్ని గుర్తించి ఈ భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**వంద మందికిపైగా పనికి..**

ప్రస్తుతం గ్రామంలో సుమారు వంద మంది కూలీలు ఉపాధి హామీ పథకం కింద వివిధ పనులు చేస్తున్నారు. వారందరికీ సర్పంచ్ భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. వారితో ముచ్చటించారు. కష్టసుఖాలు తెలుసుకున్నారు. ఎండ వేడిమి నుంచి కూలీలు జాగ్రత్తగా ఉండాలని సర్పంచ్ సునీత అనిల్ గౌడ్ సూచించారు. తగినంత నీరు తాగడం, నీడలో విశ్రాంతి తీసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్,పంచాయతీ కార్యదర్శి జైపాల్ రెడ్డి వార్డు సభ్యులు బొజ్జ శ్రీనివాస్ నాయకులు ధరిపెల్లి రమేష్, పార్నాంధీ సంపత్,కోలకని మల్లేష్,కెమెరా రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ పై నుండి పడి యువకుని మృతి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్,జూన్ 20 :** వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎండపల్లి గ్రామానికి చెందిన తోట్ల మధుకర్ (26) అను నతడు శుక్రవారం రాత్రి తన వ్యవసాయ పొలానికి కిరాయి ట్రాక్టర్ ద్వారా పశువుల ఎరువు తీసుకెలు తున్న సమయంలో ట్రాక్టర్ మధ్య రాడుపై నిలబడి ఉండగా ట్రాక్టర్ డ్రైవర్ వర్ధవెల్లి కొమురయ్య అజాగ్రత్తగా వేగంగా నడుపడంతో జారి క్రిందపడిపోయి తీవ్ర గాయాలు కాగా వెంటనే అతన్ని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ పరీక్షించి అప్పటికే మరణించినట్లు తెలిపారని, మృతుని తండ్రి తోట్ల లచ్చన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తుచేస్తున్నట్లు వెల్గటూర్ ఎస్ ఐ పి, ఉదయ్ కుమార్ తెలిపారు.

# తెలంగాణ వ్యవసాయాభివృద్ధికి జగిత్యాల జిల్లా ఆదర్శం

**-డిజిటల్ సేవలు - పారదర్శక పాలన - రైతు సంక్షేమమే లక్ష్యం**

**-రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాలకు చేరువలో జగిత్యాల జిల్లా మొబైల్ యాప్‌లో యూరియా బుక్ చేసుకోవడంలో జిల్లా రైతుల ఆసక్తి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 20 :** తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోంది. రైతుభరోసా,రైతుబీమా, ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయ యాంత్రీకరణ వంటి కార్యక్రమాలతో పాటు ఇటీవల వ్యవసాయ సేవలను డిజిటలైజేషన్ దిశగా తీసుకెళ్తోంది.ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా రాష్ట్రంలోనే వ్యవసాయాభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తోంది. తెలంగాణలోని వ్యవసాయ జిల్లాల్లో జగిత్యాల ఒకటి. గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో విస్తరించిన ఈ జిల్లా ప్రధానంగా వరి,మొక్కజొన్న, పత్తి, సోయాబీన్,పసుపు,మామిడి మరియు కంది వంటి పంటల సాగుకు ప్రసిద్ధి చెందింది.జిల్లాలోని రైతులు ప్రధానంగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం నిరంతరం చర్యలు చేపడుతోంది. వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ రైతులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో గత రబీలో యూరియా కోసం రైతుల అవస్థలు గుర్తించి,రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా కలెక్టర్ ఆదేశాల మేరకు యూరియా సరఫరాని క్రమబద్ధికరించడానికి డీలర్‌ల వద్దనే ఒక అప్ప్ ఉపయోగించి యూరియా సరఫరా చేయడం జరిగిందని, తర్వాత తెలంగాణ ప్రజాప్రభుత్వం ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది.ఈ యాప్ ద్వారా రైతులు తమ మొబైల్ ఫోన్ నుంచే యూరియా ఎరువులను బుక్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం జగిత్యాల జిల్లాలో విజయవంతంగా అమలవుతోంది. రైతులకు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి రైతులకు పూర్తి అవగాహనా కల్పించారు.గతంలో ఎరువుల కోసం రైతులు విక్రయ కేంద్రాల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చేది. కొన్నిసార్లు ఎరువుల కొరత ఉందనే అపోహలతో పెద్ద ఎత్తున రద్దీ ఏర్పడేది. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు.ఇప్పుడు యూరియా బుకింగ్ యాప్ ద్వారా ముందుగానే బుకింగ్ చేసుకునే అవకాశం ఉండటంతో రైతులకు ఎంతో సౌలభ్యం కలిగింది.జిల్లాలో ఇప్పటివరకు 18,958 మంది రైతులు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను వినియోగించారు. వీరు మొత్తం 58,241 యూరియా బస్తాలను బుక్ చేసుకున్నారు.అందులో 41,315 యూరియా బస్తాలను విజయవంతంగా కొనుగోలు చేశారు. ఈ గణాంకాలు యాప్‌పై రైతులకు ఉన్న విశ్వాసాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి.యాప్ ద్వారా బుకింగ్ చేసిన రైతులకు కేటాయించిన విక్రయ కేంద్రాల్లో సంబంధిత అధికారులు ఎరువులు అందుబాటులో ఉంచుతున్నారు.దీంతో రైతులు అనవసరంగా తిరగాల్సిన అవసరం లేకుండా పోయింది.ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ ప్రత్యేక విధానంపూర్తిగా పారదర్శకంగా ఉండటం విశేషం.రైతుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా అమలు చేస్తోంది. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల వారీగా రైతులకు అవగాహన కల్పిస్తూ యాప్ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నారు. డిజిటల్ సేవలపై రైతుల్లో చైతన్యం పెంచుతున్నారు.జిల్లాలో ప్రస్తుతం 90,898 యూరియా బస్తాల నిల్వలు అందుబాటులో ఉన్నాయి. రైతుల అవసరాలకు అనుగుణంగా నిరంతర సరఫరా కొనసాగుతోంది.ఎరువుల కొరతపై రైతులు ఎలాంటి ఆందోళన అవసరం లేదని రైతులకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు.ముఖ్యంగా వరి సాగు ఎక్కువగా ఉండే జగిత్యాల జిల్లాలో యూరియా అవసరం అధికంగా ఉంటుంది.ఈ నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తుగా నిల్వలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటోంది. జిల్లా వ్యవసాయ శాఖ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు పంటల నిర్వహణపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తోంది. పంటలలో వచ్చే తెగుళ్ల నివారణకు తగిన సూచనలు అందిస్తోంది.ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుంది.వ్యవసాయరంగంలో సాంకేతికత వినియోగం వల్ల రైతులకు సమయం ఆదా కావడంతో పాటు ఖర్చులు కూడా తగ్గుతున్నాయి. మొబైల్ యాప్ ద్వారా ప్రభుత్వ సేవలు నేరుగా రైతుల చేతుల్లోకి చేరుతున్నాయి. ఇదే డిజిటల్ తెలంగాణ లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.జగిత్యాల జిల్లా రైతులు కూడా ఈ మార్పును స్వాగతిస్తున్నారు. మొబైల్ ఫోన్ ద్వారా సులభంగా యూరియా బుక్ చేసుకోవడం,ఎప్పుడు ఎక్కడ యూరియా లభిస్తుందో తెలుసుకోవడం, విక్రయ కేంద్రాల్లో రద్దీ తగ్గడం వంటి ప్రయోజనాలు పొందుతున్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం చేయకుండా వ్యవసాయ వ్యవస్థను ఆధునీకరించే దిశగా అడుగులు వేస్తోంది.రైతుల అవసరాలను ముందుగానే అంచనా వేసి ప్రత్యేక సేవలను అందిస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డిజిటల్ వ్యవసాయ విధానాలు గ్రామీణ ప్రాంతాల్లో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తున్నాయి.రైతుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొస్తున్నాయి. వ్యవసాయరంగాన్ని లాభసాటిగా మార్చే దిశగా ముందుకు తీసుకెళ్తున్నాయి. జిల్లాలోని రైతులు ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరిగిందని,యాప్ ద్వారా ఎరువులు పొందడం సులభమైందని చెబుతున్నారు.వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి జగిత్యాల జిల్లా ఒక విజయవంతమైన ఆదర్శంగా నిలుస్తోంది.రైతు పక్షపాత పాలన,సమర్థవంతమైన పరిపాలన, ఆధునిక సాంకేతికత సమన్వయంతో అభివృద్ధి సాధ్యమని జగిత్యాల జిల్లా నిరూపిస్తోంది.రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు రాష్ట్ర వ్యవసాయాభివృద్ధికి కొత్త దిశను చూపిస్తున్నాయి.అందులో భాగంగా జగిత్యాల జిల్లా సాధిస్తున్న పురోగతి రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తోంది.

**వ్యవసాయంలో సాంకేతికత - రైతుకు భరోసా - అభివృద్ధిలో జగిత్యాల ముందంజ...**

అనే నినాదానికి అనుగుణంగా జిల్లా ముందుకు సాగుతోంది. భవిష్యత్తులో మరిన్ని డిజిటల్ సేవలు అందుబాటులోకి రావడంతో రైతులకు మరింత ప్రయోజనం చేకూరనుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం,జిల్లా యంత్రాంగం,వ్యవసాయ శాఖ సమన్వయంతో జగిత్యాల జిల్లా వ్యవసాయ రంగంలో సాధిస్తున్న ఈ పురోగతి రాష్ట్ర అభివృద్ధిలో ప్రత్యేకంగా నిలుస్తుంది.

# అరవింద హైస్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 20 :** నిర్మల్ జిల్లాలోని నర్సాపూర్ (జి) మండలంలోని అరవింద హైస్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు,ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామం మరియు ధ్యానం చేశారు.పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ,యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని తెలిపారు.యోగా మనలో ఏకాగ్రతను పెంచి,ఒత్తిడిని తగ్గించి,క్రమశిక్షణను పెంపొందిస్తుందని విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు యోగా యొక్క ప్రాముఖ్యత,ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులందరూ ప్రతిరోజూ యోగా చేయాలని సూచించింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హుస్సేన్, కరస్పాండెంట్ విజయ్ ప్రసాద్,ప్రిన్సిపల్ జ్యోతి, అడ్మినిస్ట్రేషన్ రణవీర్,ప్రత్యేక ఇంచార్జ్ రామ్ ప్రసాద్,ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు

**-మంత్రి అడ్లూరికి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు**



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 20 :** ధర్మపురి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల అభివృద్ధి కోసం ఎంఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్ కింద రూ.13.25 కోట్లతో 245 సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు పరిపాలన అనుమతులు వచ్చినట్లు ధర్మపురి మండల కాంగ్రెస్ అద్యక్షుడు చిలుముల లక్ష్మణ్ తెలిపారు.శనివారం ఆయన మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంఎన్ఆర్ఈజీఎస్ 2026-27 పథకం కింద రూ.1325.80 లక్షల (రూ.13.25 కోట్లు) వ్యయంతో 245 సీసీ రోడ్లు డ్రైనేజీ పనులకు పరిపాలన అనుమతులు మంజూరు చేయడం పట్ల ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్ హర్షంవ్యక్తం చేసారు.నిధుల మంజూరుకు సహకరించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ నిధులతో నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్ద ఎత్తున పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.ధర్మపురి మండలానికి-40పనులకుగాను రూ.273.80 లక్షల నిధులనునియోజకవర్గ మొత్తానికి: 245 పనులకు గాను రూ.1325.80 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.గ్రామాల్లో మెరుగైన రహదారి సౌకర్యాలు, మురుగు నీటి పారుదల వ్యవస్థ, పరిశుభ్రత,ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ఈ పనులు ఎంతగానో దోహదపడతాయని ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణం

**-కన్నుల పండుగగా బోనాల ఊరేగింపు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 20 :** ఎల్లారెడ్డి పేట మండలం పోతిరెడ్డి పల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శనివారం శ్రీ పెద్దమ్మ ఆలయంలో శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.అనంతరం ముదిరాజు సంఘానికి చెందిన మహిళలు ఇంటికో బోనం ఎత్తారు,వారి వారి ఇండ్ల నుండి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శ్రీ పెద్దమ్మ ఆలయం వరకు పెద్దమ్మ బోనాల పండుగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు శివసత్తుల పూనకాలు డప్పు చప్పుల్ల మధ్య భారీగా బోనాల ఊరేగింపు జరిగింది.శ్రీ పెద్దమ్మ ఆలయంలో గావు పట్టే కార్యక్రమాలు జరిగింది.శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవానికి మండలంలోని వివిధ పార్టీల నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు స్థానిక ముదిరాజు బంధుమిత్రులు కులస్తులు పాల్గొని పెద్దమ్మతల్లి కృపకు పాత్రులయ్యారు.శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవాన్ని స్థానిక ముదిరాజ్ సంఘం ప్రతినిధులు కనకట్ల మహేందర్ తిరుపతి బోయిని బాబు కనకట్ల శ్రీనివాస్ జెల్లా కిషోర్ కనకట్ల వెంకటయ్య కుల పెద్దలు మహిళలు పాల్గొన్నారు.



# రహదారులనిర్మాణాలపై ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 20 :** గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శనివారం బెజ్జంకి మండలం దేవక్కపల్లి, పోతారం, పెరుకబండ గ్రామాల్లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి మెరుగైన రహదారులు ఎంతో అవసరమన్నారు. ప్రజలకు రాకపోకల సౌకర్యం కల్పించడంతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ముఖ్యంగా గ్రామాల మధ్య కనెక్టివిటీ పెంచడంతో అభివృద్ధికి బాట వేయడమేనని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమాల్లో దేవక్కపల్లి గ్రామసర్పంచ్ నేరెళ్ల వెంకట లక్ష్మి-రాజయ్య,పోతారం గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి రాజేందర్ రెడ్డి,పెరుకుబండ సర్పంచ్ స్వప్న,ఆయా గ్రామాల పార్టీ ధ్యక్షులు గ్రామశాఖ అధ్యక్షులు పంజాల అజయ్, కె.బాబు,కె.తిరుపతి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డితోపాటు పలువురు సర్పంచులు,పార్టీ గ్రామా ధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పరామర్శలు**

బెజ్జంకి మండలం పాపన్నపల్లి, బెజ్జంకి ఎక్స్ రోడ్డు, గాగిల్లాపూర్ గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు.ఈ సందర్భంగా మృతులకు నివాళులర్పించడమే కాకుండా వారి కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు.

# యూరియా సరఫరాలో తెలంగాణ దేశానికే ఆదర్శం

**-యూరియా బుకింగ్ యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలి**
**-బోనస్ పొందాలంటే ప్రభుత్వం గుర్తించిన ఏడు వరి రకాలనే సాగు చేయాలి**
**-జిల్లాలో యూరియా కొరతకు తావులేదు ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 20 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి మొబైల్ ఫెర్టిలైజర్ యూరియా బుకింగ్ యాప్ ప్రారంభించి యాప్ వినియోగంపై ఎరువుల డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ... రైతులు యూరియా కొనుగోలులో ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చొరవతో పెద్దపల్లి జిల్లాలో యూరియా బుకింగ్ యాప్‌ను రబీ పంట కాలంలో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించగా వారు పూర్తి సహకారం అందిస్తున్నారని చెప్పారు.గత రబీ సీజన్‌లో జిల్లాలో 4 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కనీస మద్దతు ధరపై కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌ను పొందాలంటే రైతులు బీపీటీ, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, తెలంగాణ సోనా, వరంగల్-44, 1638, 7715 అనే ఏడు సన్నా వరి రకాలనే సాగు చేయాలని సూచించారు. ఇందుకు అవసరమైన విత్తనాలను సిద్ధంగా ఉంచామని, రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులు, డీలర్లను ఆదేశించారు.రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ సాగు ద్వారా అధిక లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. జూన్ 30 నుంచి రైతు భరోసా ఖరీఫ్ నిధులు విడుదల కానున్నాయని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విశేష పురోగతి సాధించామని, గత రెండున్నర సంవత్సరాల్లో విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేసి రాష్ట్రస్థాయి గుర్తింపు పొందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కొప్పుల వెంకటరెడ్డి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, అధికారులు మరియు ఎరువుల డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు అనేక పథకాలు అందించిన ఏకైక బిజెపి ప్రభుత్వం

**-బీసీలు రాజకీయంగా ఎదగాలి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 20 :**

బిజెపి ఓబీసీ మోర్చా మానకొండూరు అసెంబ్లీ మండల సమావేశం మానకొండూరు కేంద్రంలోని బీజేపీ ఓబిసి మోర్చా మానకొండూరు అసెంబ్లీ కన్వీనర్ మియాపూర్ లక్ష్మణ్ చారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సు పరిపాలన దినోత్సవం పురస్కరించుకొని బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో అనేక సమ్మేళనాలు ఏర్పాటు చేస్తూ కేంద్ర పథకాలను ప్రజలకు తీసుకెళ్ళే విధంగా ప్రయత్నం చేయాలని అప్పుడే బిజెపి ప్రభుత్వం తెలంగాణలో ఏర్పడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఓబీసీ మోర్చా జిల్లా ప్రబారి రంగు భాస్కరాచారి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు, ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి అడుచర్ల రాజు, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కోశాధికారి ఇంగిలి ప్రభాకర్ బిజెపి రాష్ట్ర సభ్యులు అప్పని తిరుపతి, ఓబీసీ మోర్చా మండల కన్వీనర్లు దుర్వేటి రమేష్, అంబటి స్వామి, నూనె అంజి, డాక్టర్ రమేష్, టంగుటూరి రాజ్ కుమార్, పోట్టాల మల్లేష్ ,, బీజేపీ తిమ్మాపూర్ మండల నాయకులు మండల జనరల్ సెక్రెటరీ గొట్టిముక్కల తిరుపతిరెడ్డి మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి ఓదెలు పి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్‌హెచ్‌ఎస్ ఏర్పాటు చారిత్రాత్మకం

**-సీఎం రేవంత్ రెడ్డికి మెడికల్ యూనియన్ కృతజ్ఞతలు**



**చురకలు ప్రతినిధి, హనుమకొండ జూన్ 20 :** గతంలో ఉన్న తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ)ని రద్దు చేస్తూ,దాని స్థానంలో 'డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్' ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల యునైటెడ్ మెడికల్ యూనియన్ (CITU) రాష్ట్ర నాయకుడు బైరపాక శ్రీనివాస్ తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన ఆర్థిక శాఖ జీవో నెంబర్ 72 రెండు రోజుల క్రితం జారీ అయిన నేపథ్యంలో,ఆయన శనివారం హనుమకొండలో మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఉద్యోగుల దశాబ్దాల కలలను సాకారం చేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి,రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ఉద్యోగ వర్గాల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.బైరపాక శ్రీనివాస్ మాట్లాడుతూ.. 1986 సంవత్సరంలో నాటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్య విధాన పరిషత్ వల్ల ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలకు ఈ నిర్ణయంతో శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. టీవీవీపీని రద్దు చేసి, సెకండరీ హెల్త్ సర్వీసెస్ డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వ వైద్య రంగానికి మరింత ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తమ సుదీర్ఘకాల సమస్యను అర్థం చేసుకొని పరిష్కరించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకి, వైద్యారోగ్యశాఖ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగుకి, అలాగే ఇటీవల పదవీ విరమణ పొందిన డాక్టర్ అజయ్ కుమార్ కూడా ఈ సందర్భంగా శ్రీనివాస్ ఉద్యోగులందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## న్యూమాటిక్ యంత్రం పనితీరుపై

# రైతులకు అవగాహన



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 20 :** మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలంలోని పోలంపల్లి గ్రామానికి చెందిన మొగిలి అనే రైతు పొలంలో న్యూమాటిక్ ప్లాంటర్ అనే యంత్రం ద్వారా అధిక సాంద్రత పత్తి సాగులో విత్తనాల విత్తకం పై బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు శనివారం రైతులకు అవగాహన కల్పించారు. పంట ఉత్పత్తి శాస్త్రవేత్త డాక్టర్. మహేష్ స్థానిక రైతులకు అధిక సాంద్రత పత్తి సాగు ఉపయోగం, ప్రయోజనాలను వివరించారు. ఈ విధానంలో సరైన మొక్కల సాంద్రత, నీరు, ఎరువుల సమర్థ వినియోగం, కలుపు నివారణ సౌలభ్యం వల్ల దిగుబడులు పెరిగే అవకాశాలు ఉంటాయని చెప్పారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వ్యవసాయ కూలీల కొరత తీవ్రంగా ఉంటున్నందున ఈ యాంత్రీకరణ పద్ధతిని ప్రోత్సహించాల్సిన అవసరం ఏర్పడుతుందని రైతులకు చెప్పారు. న్యూమాటిక్ ప్లాంటర్ అనే పరికరం ద్వారా ఎకరం విస్తీర్ణంలో కేవలం 50 నిమిషాల్లోనే విత్తనాల విత్తకం పని పూర్తి చేయవచ్చని చెప్పారు. సమయం, శ్రమ తగ్గుతాయని, విత్తనాలు సమాన దూరంలో, సరైన లోతులో పడడంతో మొక్కల ఎదుగుదల ఏక రీతిగా ఉండి మంచి దిగుబడులు సాధ్యమవుతాయని రైతులకు వివరించారు. అధిక సాంద్రత పత్తి సాగుకు అనువైన హైబ్రిడ్లు, వరుసల మధ్య, మొక్కల మధ్య పాటించాల్సిన దూరం, సమతుల్య ఎరువుల వినియోగం, నేల సారాన్ని మెరుగుపరిచే చర్యలు, సమగ్ర పంట యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. సమతుల్య ఎరువుల వినియోగం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడి స్థిరమైన పత్తి ఉత్పత్తి సాధ్యమవుతుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కన్నెపల్లి మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్, జాన్డీర్ ట్రాక్టర్ కంపెనీ ప్రతినిధులు, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.